ఎప్పుడైనా వారికి మనకు పేచీ వస్తే కోర్టుకు వెళ్ళి పోతాము. మీ అబ్బాయి అంటే మీకు బాగా ఇష్టం అనుకోండి. వాడికి ఎప్పుడో పెళ్లి అవుతుంది, పెళ్ళి అయిన తరువాత 80పైసలు పెళ్ళానికి ఇస్తాడు, ఏదో 10పైసలు, 5పైసలు మీకు ఇస్తూ ఉంటాడు. నీ భార్యనన్ను బాధలు పెడుతోందిరా అబ్బాయి అంటే సరిపెట్టుకో అంటాడు. మా అమ్మ పెద్దది, పెద్దవాళ్లు అన్నప్పుడు పడాలి వారిని ఏమీ అనకూడదు అని భార్యతో చెప్పడు. కోడలు అన్న మాటలు సరిపెట్టుకోమని తల్లికి చెపుతాడు, ఇదీ ఇప్పడు ఉన్నపరిస్థితి. మనస్సే దేహరూపంలో ఉంది అందుచేత మనస్సులో వచ్చే ప్రతీవికారము దేహము మీద కనపడుతుంది. మీకు శాంతిగాఉంటే అది మీ కళ్ళలో కనబడుతుంది, మీకు ఏదైనా ఉద్రేకంగా ఉంటేఅది మీ మొఖంలో కనిపిస్తుంది. మనస్సుకు మరొకరూపమే దేహము ఈదేహము మనస్సుదే. లోపలఉన్న చైతన్యానికి దేహంతో పనిలేదు. కోరిక, కోపం ఇవి చాలావేగంగా ఉంటాయి. నీవు సాధన చేసి, ఈశ్వరుని పాదాలను ఆశ్రయించి ఈ శరీరం ఉండగానే వాటి వేగం తగ్గించుకోవటానికి ప్రయత్నం చెయ్యి. సామాన్యమానవుడికి ఎక్కువ తమోగుణం, రజోగుణం ఉంటుంది. ఆ తమోగుణం వలన, రజోగుణం వలన కోరికలు ఎక్కువగా వస్తూ ఉంటాయి. జ్ఞాని మనస్సు శుద్ధసత్వముగా ఉంటుంది. జ్ఞానికి సర్వసాధారణంగా యాక్షనే గాని రియాక్షన్ ఉండదు వాడు చేసేపని అలా చేసుకొంటూ పోతాడు. జ్ఞానికి స్వపరబేధం లేదు, జ్ఞాని దృష్టిలో ఇతరులు లేరు, అంతాతానే, ఈదేహం మనది అని మనం అనుకొంటాము కాని జ్ఞానిదేహంతో తాదాప్యం పొందడు, ఒక పనితో ఆయనకు తాదాప్యం ఉండదు. ఇక్కడ నుయ్యి తవ్వించాను, అక్కడ చెఱువు తవ్వించాను అని జ్ఞాని అనుకోడు, ఈశ్వరుడిచేతిలో పనిముట్టుగా ఉంటాడు అంతే, అలా జరగవలసిఉంది, అలా జరిగింది అనుకొంటాడు కాని నేను చేసాను అని జ్ఞాని అనుకోడు. మనకు తలంపులు లేకపోతే, వికారములు లేకపోతే మనస్సు హృదయంలో నుండి అసలు బయటకు రాదు. జ్ఞానికి ఒకరూపం లేదు, నామం లేదు. ఆయనకు ఒక దేహంతో గాని, మనస్సుతో గాని, లోకంతో గాని తాదాప్యం లేదు వారు ఎలాగ ఉన్నారో అలాగ ఉంటారు అంతే ఇలాగ ఉండరు, అలాగ ఉండరు. మనం ఉంటే అలాగ ఉంటాము లేకపోతే ఇలాగ ఉంటాము అందుచేత మనకు రజోగుణం వస్తుంది. జ్ఞానికి ప్రపంచంతో ఏదైనా బంధం ఉంటే అది సత్వగుణం ద్వారానే ఉంటుంది. జ్ఞాని బ్రహ్మమై ఉన్నాడు. మనస్సుకు ఇతరులు ఉన్నారు, అహంకారానికి ఇతరులు ఉన్నారు కాని బ్రహ్మంకు ఇతరులు లేరు. ఇతరులుఉంటే భయం, ఇతరులుఉంటే కోపం,



ఇతరులుఉంటే కోరిక. ఇతరులు లేనివాడికి భయంలేదు, కోరిక లేదు. ఉన్నది ఒక్కటే, అదే బ్రహ్మం, అతి తానై ఉంటాడు, వాడే జ్ఞాని. జ్ఞాని మీకు బోధిస్తున్నాడు అనుకోండి, మిమ్మల్ని ఏదో ఉద్ధరిస్తున్నాను అని జ్ఞాని అనుకోడు ఎందుచేతనంటే మీలోకూడా ఆయన జ్ఞానాన్నే చూస్తూ ఉంటాడు, మీరు అజ్ఞానులు అని ఆయన అనుకోడు అందుచేత ఉద్ధరిస్తున్నాను అనే తలంపే రాదు. జ్ఞాని మిమ్మల్ని చూస్తున్నాడు అనుకోండి మిమ్మల్ని తనకంటే వేరుగా చూడడు, బ్రహ్మముగానే చూస్తాడు. జ్ఞాని దయాసముద్రుడు.

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు, 24-6-03, రాజోలు

ప్రియమైన ఆత్మబంధువుల్లారా,

గురువు అంటే జ్ఞానదాత, కాంతి దాత. బ్రహ్మంలో జీవుడు ఐక్యమవ్వటానికి సహాయసహకారములు అందించేవాడు గురువు. హిందూమతస్థులేకాదు ఇతరమతస్థులు కూడా మతంలో ఉన్న బాహ్యాఆడంబరానికి ప్రాముఖ్యత ఇస్తున్నారు కాని సత్యాన్వేషణకు తగిన ప్రాముఖ్యత ఇవ్వటంలేదు. యజ్ఞాలు, యాగాలు అని ఇలా ఏదో ఒక పేరుచెప్పి బాహ్యమైన ఆడంబరానికి ఎక్కువ ప్రాముఖ్యత ఇస్తున్నారు. మతంలో ఉన్న సారాన్ని విడిచిపెడుతున్నారు, గింజలు వదిలేస్తున్నారు, పొల్లును తీసుకొంటున్నారు. మనకు సత్యాన్వేషణముఖ్యం, జ్ఞానానికి సంబంధించిన అన్వేషణ ముఖ్యం. నిన్న ఎవరో జిన్నూరు వచ్చారు. మా ఇంట్లో చిన్న అబ్బాయి చనిపోయాడు, దు:ఖం తట్టుకోలేకపోతున్నాను అని చెప్పారు. మీ అబ్బాయి చనిపోవటం వలన నీకు దు:ఖం రావటం లేదు, కర్తృత్వం వలన దు:ఖం వస్తోంది అని చెప్పాను. మన ఇంట్లో ఎవరైనా చనిపోతే వారు చనిపోవటం వలన దు:ఖం రాదు, వాడు నావాడు అని అనుకోవటం వలన దు:ఖం వస్తోంది. అలాచేస్తే వాడు బ్రతుకును, ఇలాచేస్తే వాడు బ్రతుకును అని మనం అనుకొంటాము కాని మనం అనుకొనే మాటలు ఏదీ నిజంకాదు. లోకం పారమార్థిక సత్యంకాదు, అది వ్యవహారికసత్యం. లౌకిక ప్రేమలు, ప్రాపంచిక ప్రేమలు ఏదీ నిజంకాదు ఎందుచేతనంటే అవి స్వార్థం మీద ఆధారపడిఉంటాయి. నేను కర్తను అనుకోవటం అజ్ఞానం, నేను కర్తను కాదు అనుకోవటమే జ్ఞానం. సాధ్యమయినంతవరకు మీరు ఇతరుల గొడవలలో కలుగజేసుకోవద్దు అని భగవాన్ చెప్పారు. స్వార్థం లేకుండా మీ పని మీరు శ్రద్ధగా చేస్తూఉంటే మనోరహితస్థితిని

పొందుతారు. కాని మనం పనిచేయటం మానివేసి ఎవరో ఒకరిని స్తోత్రం చేయటమో, ఎవరో ఒకరిని విమర్శించటమో చేస్తూఉంటాము. మనపని మనం శ్రద్ధగా చేసుకొంటూఉంటే శాంతి వస్తుంది, కీర్తివస్తుంది. మీకు కీర్తి ఉండి, శాంతి లేకపోతే దాని వలన ప్రయోజనం లేదు. మీకు శాంతి ఉండి, శాంతితో పాటు కీర్తి ఉంటే మీకు నష్టంలేదు. మనపని మనం చేసుకొంటూ సమాజానికి ఎంతోకొంత ఉపయోగపడమని చెప్పారు. ఆ సామాజికస్పృహ అందరికీ ఉండదు. సామాజికస్పృహవలన మనకు దేహభావన తగ్గుతుంది, ఆత్మభావన పెరుగుతూఉంటుంది. నిజమైన దేవుడు మన హృదయంలోనే ఉన్నాడు, మనకు జ్ఞానాన్ని ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నాడు. అయితే దానికి మనకు తగిన అర్హత, యోగ్యత ఉండాలి. మనం నోటితో అన్నం తింటున్నాము. ఇది మంచిదా, కాదా అని నోటితో తినే దానిని మనం పట్టించుకొంటున్నాము కాని మిగతా ఇంద్రియాల విషయం మనం ఏమీ పట్టించుకోవటం లేదు. ఆహారం అంటే నోటితో తీసుకొనేది ఒక్కటే కాదు, చెవులతో వినేది, కళ్ళతో చూసేది కూడా ఆహారమే. మనం ,చెవులతో మంచి మాటలు వినాలి అంటే శాస్త్రాన్ని శ్రవణం చేయాలి, భగవంతుడు చెప్పిన మాటలను శ్రవణంచేయాలి. కళ్ళతో మంచి దృశ్యాలు చూడాలి. నోటితో మనం తినే ఆహారంలో విషం ఉంటే ఎంత ప్రమాదమో మనం చెవులతో చెడు విషయాలు విన్నా, కళ్ళతో చెడు విషయాలు చూసినా అంతకన్నా ఎక్కువ ప్రమాదము. ఆహారం అంటే నోటితో తీసుకొనేది మాత్రమే ఆహారం కాదు, కళ్ళతో చూసేది, చెవులతో వినేది కూడా ఆహారమే అది మీరు జ్ఞాపకం పెట్టుకోవాలి. మీకు అందరికీ మోక్షం కలుగుతుంది. ఇందులో సందేహం లేదు. మీరు వర్రీ పెట్టుకోవద్దు, హర్రీ పెట్టుకోవద్దు. మీ మనస్సు అశాంతిగా ఉన్నప్పుడు, మీ మనస్సు ఆందోళనగా ఉన్నప్పుడు, మీ మనస్సుకు ఏదో భయం వేస్తున్నప్పుడు మనకు జ్ఞానం కలుగదేమో అని మీకు అనిపిస్తుంది, అది మనస్సు యొక్క కల్పితం. మనం సత్యాన్వేషణలో ఉన్నాము, దానిలో ఒక మజిలీగా ఈ జన్మలోనికి వచ్చాము. మనం ఈ భూమి మీదకు ఎందుకు వచ్చాము అంటే కేవలం తిండి కోసం, నిద్రకోసం రాలేదు. కొన్ని పాఠాలు నేర్చుకోవటానికి వచ్చాము. మనం కాలేజీలో చదివిన దానికంటే ప్రకృతి మనకు నేర్పేపాఠాలు ఎక్కువ ఉంటాయి. మనం ఆధ్యాత్మికంగా అభివృద్ధిలోనికి రావాలంటే, హృదయం యొక్క లోయలలో ప్రవేశించాలంటే ఎవరి మీద శత్రుత్వము పెట్టుకోకూడదు, చెడ్డవారిపట్ల ఉదాసీనంగా ఉంటే సరిపోతుంది కాని శత్రుత్వము పెట్టుకోకూడదు. శత్రుత్వము వలన మనస్సుకు లోచూపు రాదు,



బాహ్యచూపు పెరుగుతూ ఉంటుంది. ఈలోకానికి ఏదైనా సహాయసహకారములు అందించాలంటే ఇప్పుడు మనం ఉన్న పరిస్థితులలో అందించలేము. మనం అహంభావన ఎంతవరకు తగ్గించుకొంటే అంతవరకు మన ఉపాధి ద్వారా లోకానికి సహాయసహకారములు అందుతాయి అంతేగాని నీలో అజ్ఞానం తగ్గకుండా నీవు సమాజానికి సహకరించలేవు. నేను కర్తను అనుకోవటం అజ్ఞానం. అజ్ఞానంలో నుండి దుఃఖం వస్తుంది. దుఃఖకారణం నీ లోపలే ఉంది కాని బయట ఏమీలేదు. ఆ దుఃఖకారణం కేవలం చిట్కాల వలన, జిమ్మిక్కుల వలన తగ్గదు. చిత్తశుద్ధి లేకుండా కర్తృత్వం నశించదు. మన దేహం ప్రారబ్దం అనుభవించటానికి ఈ భూమిమీదకు వచ్చింది. భగవంతుడు ఏమి చెపుతున్నాడు అంటే మీ దేహానికి ఒక పాత్ర ఇచ్చాము కదా నటించమని చాలా కేర్‌ఫుల్‌గా యాక్ట్ చేయండి అంటున్నాడు. మనం ఇంటివద్ద ఏదైనా పనిచేస్తున్నా, సమాజపరంగా ఏదైనా పనిచేస్తున్నా సంతోషంగా చేయాలి. అంతేగాని ఏడుస్తూ చేయకూడదు. ఈ దేహం భూమిమీదకు ఎందుకు వచ్చిందో ఆ పని నీకు ఇష్టంఉన్నా, నీకు ఇష్టం లేకపోయినా అలా జరిగిపోతూ ఉంటుంది. కాని ఇష్టంగా చెయ్యి, సంతోషంగా చెయ్యి అది నేర్చుకో అని భగవంతుడు చెపుతున్నాడు. ఒకవేళ నీకు ఇష్టం లేకపోయినా ఆపని చేయటం నీకు తప్పదు అందుచేత నూటికి నూరుపాళ్ళు ఇష్టంతో ఆపని చేయటం నేర్చుకో అంటున్నాడు. కొంతమంది కోరికలతో భగవంతుడిని ప్రార్థిస్తారు. కోరికలు పెట్టుకొంటే పెట్టుకోండి, కాని మనకు ఏది మంచిదో మనకంటే భగవంతుడికి ఎక్కువ తెలుసు, ఆవిషయం మనకు తెలియటం లేదు. మనకు భగవంతుడి మీద గౌరవం లేదు, భక్తి లేదు కాని ఉన్నట్లు నటిస్తున్నాము అంటే మనస్సులో యోగ్యత, అర్హత లేదు. మనస్సుకు యోగ్యత కలగటంకోసం నిష్కామకర్మ చేయమని మన పెద్దలు చెప్పారు. మనం భగవంతుడి నామం చేసేటప్పుడు వినయంతో చేయాలి, శ్రద్దగా చేయాలి, భగవంతుడు అనేవాడు ఒకడు ఉన్నాడు అని పరిపూర్ణమైన విశ్వాసంతో చెయ్యాలి. అలా చేయటంవలన మనస్సు విశాలమై చిరిగిపోతుంది. మనం ఏదైనా ఒక పనిచేస్తే దాని వలన మనస్సుకు పవిత్రత రావాలి, ఏకాగ్రతరావాలి. నిన్న ఎవరో మద్రాసు IIT స్టూడెంట్‌తో మాట్లాడుతూ మీ బ్రాంచిలో ఎవరు ఫస్టు అని అడిగాను. పవిత్ర అని చెపుతూ, ఆ అమ్మాయి చదువులోనే కాదు బిహేవియర్‌లో కూడా ఎక్కడా చేదు కనబడదు, అంతా స్వీట్‌గానే ఉంటుంది అని చెప్పాడు. ఆ అమ్మాయికి వచ్చిన మార్కులకంటే ఆ అమ్మాయి పేరు చాలా బాగుంది అని చెప్పాను. ఆ అమ్మాయి గురించి మనం నేర్చుకొనేది

ఏమిటి అంటే ఆ మనస్సులో నాలెడ్జ్ ఉంది, హృదయంలో పీస్ ఉంది, ఈరెండూ మనం సంపాదించాలి అందుకు చెపుతున్నాను. అప్పడు మనం ఈశ్వరసాక్షాత్కారానికి డిజర్వు అవుతాము. ఇతరుల విషయాలలో మనం కలుగజేసుకోవటం వలన ఈగోసెన్స్ పెరుగుతూ ఉంటుంది. ఇతరులచేత గౌరవింపబడాలి, గుర్తింపబడాలి అని ఎవరైనా కోరుకొంటూ ఉంటే వాడు భక్తుడు కాదు, అది భక్తుడి లక్షణంకాదు. మనకు ఏవో కోరికలు వస్తూఉంటాయి ఆకోరిక ఎంత చెడ్డ చేస్తుందో అది మనకు తెలియటంలేదు. కోరిక శరీరంలో నుండి రాదు, మనస్సులో నుండి వస్తుంది. ఆకోరిక ఎందుకు వస్తోంది అని దానిని విశ్లేషణ చేసుకొంటే ఆకోరిక ఆగిపోతుంది. రాగము, కోపం, భయం విడిచిపెట్టమని భగవంతుడు చెప్పాడు ఎందుచేతనంటే వీటివలన నీ స్వరూపానికి నీవు దూరమవుతావు. మనస్సును పరిశీలించినా మనస్సు నశిస్తుంది, మనోమూలంలోనికి వెళ్ళినా మనస్సు నశిస్తుంది. అది నశించినప్పడు నువ్వు నశించవు. మూలతలంపుమూలంలో ఉన్న చైతన్యము, భగవంతుడు నీకు స్వరూపంగా వ్యక్తమవుతాడు అదే చివరిస్థితి, అదే పరమస్థితి.

మన శరీరాలు రకరకాలుగా ఉన్నాయి, మనస్సులు రకరకాలుగా ఉన్నాయి. కాని హృదయంలో మనం అందరం ఒకటిగానే ఉన్నాము. గాఢనిద్రలో మనం అందరం ఎక్కడికి వెళ్ళుతున్నాము, మన హృదయంలోనికి వెళ్ళుతున్నాము అక్కడ ఎలా ఉన్నాము? ఒకటి గానే ఉన్నాము. అక్కడ శత్రువులు లేరు, స్నేహితులు లేరు, కోపం లేదు, భయం లేదు, కోరిక లేదు ఏమీలేదు అక్కడ మనం లేమా అంటే ఉన్నాము పైగా సుఖంగా ఉన్నాము, శాంతిగా ఉన్నాము, నువ్వు జీవించి ఉండగా ఆస్థితిని జాగ్రదవస్థలో తెచ్చుకో, అప్పడు జీవన్ముక్తుడవు అవుతావు, భగవంతుడు చెప్పిన వాక్యం ఉన్నది ఉన్నట్లుగా మనకు అర్థమయితే కుయుక్తులు, కుతంత్రాలు లేవు కాని మనకు అర్థంచేసుకొనే యోగ్యత లేదు అందుచేత కుయుక్తులు, కుతంత్రాలు వస్తున్నాయి. భగవాన్ చెప్పేది ఏమిటి అంటే ఏకాగ్రతకోసం కొంతమంది ముక్కు చివర చూసుకొంటున్నారు, కొంతమందిఏదో బొమ్మ పెట్టి చూసుకొంటున్నారు, కొంతమంది దీపం పెట్టి చూసుకొంటున్నారు, మీరు ఇవి అన్నీ చూసుకొంటున్నారు కదా మరి ఆ చూసే నేను ఎవడు? అని భగవాన్ అడుగుతున్నారు. శరీరం చూడటంలేదు, మరి ఇదంతా ఎవరు చూస్తున్నారు మనస్సే చూస్తోంది. మన శరీరం చనిపోయేటప్పడు శరీరం ఏడవదు, మనస్సు ఏడుస్తుంది. ఎందుచేతనంటే ఈ శరీరం నాది అని మనస్సు అనుకొంటోంది. నాది అనే తలంపులోనుండే ఆశాంతి వస్తోంది, నాది అనే తలంపు నుండే



దుఃఖంవస్తుంది. ఈచావుపుట్టుకలు, యిష్టాలు, అయిష్టాలు లోకంలో జరిగే సంఘటనలు అన్నీ కూడా పారమార్థికసత్యాలు కాదు లోకంలో జరిగేది ఏదీ పారమార్థికసత్యంకాదు. స్వప్నంలో మనం అనేక మందితో మాట్లాడతాము, అనేకమందితో విరోధంగా ఉంటాము, అనేకమందితో స్నేహం చేస్తాము, స్వప్నంలోకూడా చావులు వస్తాయి. అది చిన్న స్వప్నం, లోకంలో జరిగేది పెద్దస్వప్నం అంతే తేడా గాని అది ఎంత అసత్యమో ఇదికూడా అంతే అసత్యం. ఆచార్యులవారు ఏమి చెప్పారు అంటే నీవు మోహంలోనుండి, అజ్ఞానంలోనుండి బయటపడాలంటే నీకు స్వప్నం వస్తోంది కదా అందులో వ్యక్తులను చూస్తూ ఉంటావు, సంఘటనలు చూస్తూ ఉంటావు, నీవు స్వప్నంలో కనిపించేవస్తువులను, వ్యక్తులను ఎలా చూస్తున్నావో ఈజాగ్రదవస్థను కూడా అలా చూడటం నేర్చుకో అప్పడు మోహంలో నుండి బయటకు వచ్చేస్తావు అని చెప్పారు. నిన్న ఎవరో ఒక అబ్బాయి చనిపోతే ఆ అబ్బాయి తల్లితో చెప్పాను వాడు మీ వాడు కాదు, వాడు భగవంతుడివాడు ఇచ్చినవాడు భగవంతుడు మరల తీసుకొని పోయినవాడు భగవంతుడు, ప్రారబ్ధాన్ని బట్టి మధ్యలో టెంపరరీగా కొంతకాలం మీ ఇంటి దగ్గర పెట్టాడు అంతే. మీరు డబ్బు సంపాదించాలి అనుకోండి ఎంతో కొంత శ్రమలేకుండా డబ్బు రాదు, ఎంతో కొంత శ్రమ లేకుండా చదువురాదు అలాగే ఎంతో కొంత శ్రమలేకుండా నీవు సాధనలో అభివృద్ధిలోనికి రాలేవు, మనోవికాశము కలుగదు, మీకు అశాంతి వస్తూ ఉంటే అక్కడ నాది అనే తలంపు ఉంటే ఆశాంతి వస్తుంది, నాది అనే తలంపు లేనప్పడు మీకు అశాంతి వచ్చే అవకాశం లేదు. భయం వలన మనకు దుఃఖం వస్తుంది కోపం వలన దుఃఖం వస్తుంది, కోరిక వలన దుఃఖం వస్తుంది. ఏకారణాల వలన నీకు దుఃఖం వస్తోందో ఆకారణాల నుండి విడుదలపొందు అని భగవంతుడు చెపుతున్నాడు. మీరు ఇతరులకు ఏదైనా ఉపకారం చేస్తే అది మర్చిపోవాలి, ఇతరులు ఎవరైనా మీకు అపకారం చేస్తే అది కూడా మర్చిపోవాలి. ఈరెండింటిలో ఏది గుర్తు ఉన్నా దేహంతో తాదాప్యం పొందే నేను పెరుగుతూ ఉంటుంది, దొంగనేనుకు ఫుడ్ సప్లయి అవుతూ ఉంటుంది. దొంగనేనుకు వెళ్ళే ఫుడ్‌సప్లయిని మనం కట్ చేయాలి.

మనకు ఉద్రేకం వస్తోంది అనుకోండి, నెగిటివ్ తింకింగ్ వస్తోంది అనుకోండి దానికి రజోగుణమే కారణం. రజోగుణంలోనుండి, తమోగుణంలోనుండి విడుదల పొందటానికే సాధన. సత్వగుణం వస్తే సాత్విక ప్రవృత్తి వస్తే అది సత్యానికి దారి చూపిస్తుంది. మన జీవితంలో అనేక సంఘటనలు జరుగుతూ ఉంటాయి. దేనికి మనం

కర్తలం కాదు కాని మనం ఏమి అనుకొంటాము అంటే ఇది అంతా నా వలననే జరిగింది, నేనేకర్తను అనుకొంటాము, ఇది మన అజ్ఞానానికి గుర్తు. నేను కర్తను అనుకోవటం అజ్ఞానం, నేను కర్తను కాదు అనుకోవటం జ్ఞానం. భగవంతుడు ఏమి చెపుతున్నాడు అంటే మీరందరు బంగారు పిచ్చుకలు అనుకోండి, ధనం బాగా సంపాదించుకొన్నారు అనుకోండి, ధనం పెట్టి భోగం అనుభవించకండి, భోగం వలన రోగం వస్తుంది. భోగం అనుభవించేకొలది అది పెరిగిపోతుంది. మంటను పెట్రోలు పోసి ఆర్పలేము అలాగే భోగం అనుభవిస్తూ భోగంలోనుండి విడుదల పొందలేము. మీకు ధనం ఉంటే ఇతరులకు సహాయసహకారములు అందించటం వలన మీకు చిత్తశుద్ధి కలుగుతుంది. చిత్తశుద్ధివలన కర్తృత్వం నశిస్తుంది. కర్తృత్వం నశించిన వెంటనే మీకు బ్రహ్మానుభవం కలుగుతుంది. భగవంతుడు మీకు అనేక అవకాశములు ఇవ్వవచ్చు, వాటిని సమాజానికి ఉపయోగించండి ఎందుచేతనంటే సమాజరూపంలో ఉన్నవాడు కూడా భగవంతుడే. నీహృదయంలో ఒక సత్యం ఉంది. దానికి మరణంలేదు సూర్యుడికి చీకటి ఎలాఉంటుందో తెలియదు అలాగే నీ హృదయంలో ఉన్న సత్యానికి చావు ఎలాఉంటుందో తెలియదు. అక్కడకు నీవు వెళ్ళే వరకు, అక్కడ స్థిరపడేవరకు, అందులో ఐక్యంఅయ్యేవరకు దానినే గమ్యంగా పెట్టుకొని నీ జీవితాన్ని తీర్చిదిద్దుకొంటూ ముందుకు వెళ్ళు. నువ్వు ఒక చూపు చూసావు అనుకో, ఒక మాట మాట్లాడావు అనుకో, ఒకపని చేసావు అనుకో దానినే గమ్యంగా పెట్టుకోవాలి. దాని తాలుక అనుభవం నీకు వస్తేగాని నీవు మరణంలేనిస్థితిని పొందలేవు. అందుచేత నీజీవితాన్ని తదనుగుణంగా తీర్చిదిద్దుకో. మీరు డబ్బును ఎలా మేనేజ్ చేసుకొంటున్నారో అలాగ కాలాన్ని మేనేజ్ చేసుకోండి. మీరు చేసేపని శ్రద్ధగాచేయండి, ఇష్టంతో చేయండి. మీ అత్తగారికి కాఫీ ఇస్తే ఇష్టంగా ఇవ్వండి. ఇష్టం లేకపోయినా ఇవ్వాలి ఆ ఇచ్చేది ఏదో యిష్టంగా ఇవ్వండి. ఆవిడ ఎప్పడు చనిపోతుంది అని కనిపెట్టుకొని ఉండకండి. మన ఇంట్లో పేషెంట్ ఉన్నాడు అనుకోండి, ఒక సంవత్సరంనుండి బెడ్‌మీద ఉన్నాడు అనుకోండి వీడు చనిపోతే బాగుండును అని మనం అనుకోవచ్చు. కాని భగవంతుడు ఏమి చెపుతున్నాడు అంటే వాడి చావుకోసం మీరు ఎదురుచూడవద్దు, వాడి ప్రారబ్దం నశించకుండా వాడు చావడు మీరు ఎదురుచూస్తున్నారని వాడు ఎక్కడ చనిపోతాడు. చనిపోయిన వారిగురించి దుఃఖపడవద్దు, బ్రతికి ఉన్నవారు ఎప్పడు చనిపోతారని కనిపెట్టుకొని ఉండవద్దు అని భగవంతుడు చెపుతున్నాడు. ఆఏడుపు వద్దు, ఈఏడుపు వద్దు వారి కోసం నీలోపల ఉండి ఎవడైతే ఏడుస్తున్నాడో వాడికి ఇంకా చావు రాలేదని ఏడవండి. మీలోపల ఉండి ఎవడైతే ఏడుస్తున్నాడో వాడు చనిపోయేవరకు సాధన చెయ్యండి. ఆమెట్టు దగ్గరకు వెళ్ళేవరకు మీరు సాధన విడిచిపెట్టవద్దు. మన ఇంట్లో ఎవరైనా చనిపోతే వారు జీవించి ఉండగా మనం ఎలా ఉన్నామో వారు చనిపోయిన తరువాతకూడా అలాగ ఉండగలిగితే అంత కూల్‌గా, కామ్‌గా ఉండగలిగితే అప్పడు ఈశ్వరుని దయకు పాత్రులవుతాము. ఇది బాగా జ్ఞాపకం పెట్టకోండి. మీరు సాధన చేసేటప్పడు కొన్ని అనుభవాలు వస్తూఉంటాయి మీ మనస్సులో ఏమి ఉందో నాకు తెలుస్తూ ఉంటుంది. కాని అక్కడతోటి ఆగిపోవద్దు. రేపు ఏమిజరుగుతుందో తెలియవచ్చు, అక్కడ తోటి ఆగిపోవద్దు. నీవు సాధన చేసేటప్పడుకొన్ని మహిమలు చేసే శక్తి నీకురావచ్చు అదంతా కూడా మనస్సే, అదంతాడస్టే, నువ్వు అక్కడ ఆగిపోవద్దు, నీహృదయంలో ఉన్న సత్యం దగ్గరకు చేరేవరకు నీ ప్రయాణం ఆపుచేయవద్దు. ఈలోపుగా లోకంలో అనేక ఆకర్షణలు ఉంటాయి. ఏ ఆకర్షణకు గురిఅయినా నువ్వు గమ్యాన్ని మిస్ అయిపోతావు. మీరు ఇంటికి వెళ్ళి జాగ్రత్తగా పరిశీలన చేసుకోండి. మీకు అశాంతి వస్తోంది అనుకోండి, ఏకారణం వలన అశాంతి వస్తోంది అని ఎనాలసిస్ చేస్తే మీకే తెలుస్తుంది. నాది అనేతలంపు లేకుండా ఏమానవుడికి అశాంతి వచ్చే అవకాశం లేదు, నాది అనే తలంపులోనుండి అశాంతి వస్తోంది, దుఃఖం వస్తోంది. మాటలో ఆడంబరం వద్దు, పనిలో ఆడంబరం వద్దు, వ్యవహారంలో ఆడంబరంవద్దు. నీవు మాట్లాడేమాట, చేసేపని, నీప్రవర్తన ప్రేమపూరితంగా ఉండాలి. నీమాటలో ప్రేమలేదు, నీరచనలో ప్రేమలేదు, నీ ప్రవర్తనలో ప్రేమలేదు ఇంక ఆజీవితం ఎందుకు అని అడుగుతున్నాడు, సమాజం దగ్గర నుండి మనం ఎంతో కొంత పొందుతున్నాము, మనం కూడా సమాజానికి ఎంతో కొంత ఇవ్వాలి. సమాజం నీకు ఏమి ఇచ్చింది అనికాదు, సమాజానికి నీవు ఏమి చేసావు అని ప్రశ్నించుకో, స్మరణ కంటే మించిన యోగంలేదు. భగవంతుడిని స్మరించటం కూడా మహాయోగం. భగవంతుడుని స్మరించటం వలన మనోవికాశం కలుగుతుంది, ఆధ్యాత్మికంగా అభివృద్ధిలోనికి వస్తాము, మనచైతన్యస్థాయి పెరుగుతుంది. మనందరకు శాంతి కావాలి ఎందుచేతనంటే శాంతి లేకపోతే సుఖంలేదు అందుచేత మీరు శాంతిగా ఉండండి, ఇతరులకు శాంతి ఉండేటట్లు చూడండి. అప్పడు ఈశ్వరుని దయకు పాత్రులవుతారు.

## సద్గురు శ్రీ నాన్నగారి అనుగ్రహభాషణములు

| | | |
|---|---|---|
| 13-07-2003 | ఆదివారం | గురుపౌర్ణమి మహోత్సవం, శ్రీరమణ క్షేత్రం, జిన్నూరు |
| 30-07-2003 | బుధవారం | ముక్కామల, పెరవలి మండలం |

## గురుపౌర్ణమి మహోత్సవ కార్యక్రమములు

ఉ॥ గం॥ 6-00ల నుండి మ॥ గం॥ 12-00ల వరకు

**సద్గురు దర్శనం**

ఉ॥ గం॥ 8-00లకు

**శ్రీ రమణ క్షేత్రంలో భగవాన్ పూజ**

మ॥ గం॥ 2-00లకు

**సద్గురు శ్రీ నాన్నగారు శ్రీరమణ క్షేత్రంకు విచ్చేయుదురు**

మ॥ గం॥ 2-00లకు

**శ్రీ పెన్మెత్స రామకృష్ణంరాజు, వెంకట సుబ్బలక్ష్మి (విజయవాడ) దంపతులచే గురుపూజ**

మ॥గం॥ 2-30ని॥లకు

**సద్గురు అనుగ్రహభాషణములు**

గమనిక : ఉ॥ గం॥ 10-00 నుండి మ॥ గం॥ 12-00ల వరకు భోజన సదుపాయము కలదు.

ఈ కార్యక్రమమును ప్రముఖ తెలుగు టి.వి.ఛానల్ మాటీవి వారు కవర్ చేయుదురు

### శ్రీ రమణ క్షేత్రం - జిన్నూరు, ఆంధ్రాశ్రమం-తిరువన్నామలై (అరుణాచలం) పాలకవర్గం

ఫౌండర్ : **సద్గురు శ్రీ నాన్నగారు**

అధ్యక్షులు : శ్రీ పి.యస్.యన్. రాజు, వైజాగ్
ఉపాధ్యక్షులు : శ్రీ జి. సూర్యనారాయణరాజు, కాపవరం
కార్యదర్శి : శ్రీ పి. శ్రీరామరాజు, జిన్నూరు
ఉప కార్యదర్శి : శ్రీ పి. రామచంద్రరాజు, జిన్నూరు
కోశాధికారి : శ్రీ పి. అమ్మిరెడ్డి, మార్టేరు

మెంబర్స్ :
శ్రీమతి ఆర్. కృష్ణవేణి, పోడూరు
శ్రీమతి ఐ. కృష్ణవేణి, వడ్లవానిపాలెం
శ్రీమతి బిహెచ్. రామసీత, జిన్నూరు
శ్రీ పి. రంగనాధరాజు, కైకలూరు
శ్రీ కె. రామచంద్రరాజు, భీమవరం




## INDIAN INSTITUTE OF HOTEL MANAGEMENT & CULINARY ARTS

ది॥ 25-06-2003 ఉదయం గం॥10-25 ని॥లకు విజయవాడ శ్రీనగర్ కాలనీ, వినాయక్ థియేటర్ దగ్గరలో IIHMCA హోటల్ మేనేజ్‌మెంట్ కాలేజీ తమ రెండవ (నాగార్జున యూనివర్శిటి కొరకు) భవన సముదాయమును సద్గురు శ్రీ నాన్నగారి సువర్ణ హస్తములతో ప్రారంభోత్సవము జరిగినది.



కాలేజిని ప్రారంభిస్తున్న సద్గురు శ్రీ నాన్నగారు మరియు
కాలేజీ డైరెక్టర్ : శ్రీ టి.ఎస్. మురళీకృష్ణగారు

## INDIAN INSTITUTE OF HOTEL MANAGEMENT & CULINARY ARTS

# 54-15-1/2, ABC, Srinagar Colony, Near Yalamanchili Complex & Executive Club, Vijayawada-8, ☎ 2493246

4th Floor, Shilpa Arcade, Opp. Maris Stella College, Benz Circle, Vijayawada, ☎ 2472126, Cell : 98490-38522, 94401-72982

**కోర్సులు :**

- 3 సం॥ల డిప్లొమా ఇన్ హోటల్ మేనేజ్‌మెంట్
- 3 సం॥ల బ్యాచులర్ డిగ్రీ ఇన్ హోటల్ మేనేజ్‌మెంట్
- సర్టిఫికెట్ కోర్సులు